ఆంధ్రజ్యోతి
***
ANDHRAJYOTHY
నల్లగొండ
5
శనివారం 6 జనవరి 2024

హెల్ప్‌లైన్ నంబర్లు

దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమ శాఖ టోల్‌ఫ్రీ నెంబర్ 18005728980

నల్లగొండ	:18004251442
యాదాద్రి	:1800 425 7106
సూర్యాపేట	:1800 425 1972

చికెన్ ధరలు


గుడ్డు డజన్ ధర : 84

జిల్లా	లైవ్	డ్రెస్	స్కిన్‌లెస్
యాదాద్రి	రూ.124	200	220
సూర్యాపేట	రూ.110	155	177
నల్లగొండ	రూ.107	160	180

ఉష్ణోగ్రత గరిష్ఠం 29.0 । కనిష్ఠం 17.0

భువనగిరి ఖిల్లా లోగో డిజైన్ పోటీలు

- ఈ నెల 10లోపు ఆన్‌లైన్‌లో సమర్పించవచ్చు



భువనగిరి టౌన్, జనవరి 5: చారిత్రాత్మక భువనగిరి ఖిల్లా అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయి. స్వదేశీ దర్శన్ పథకానికి ఎంపికైన భువనగిరి ఖిల్లాపై చేపట్టాల్సిన అభివృద్ధి పనుల డీపీఆర్ చివరి దశకు చేరింది. డీపీఆర్‌లో భాగంగా భువనగిరి లోగో డిజైన్, ట్యాగ్‌లైన్ కోసం టూరిజంశాఖ నామినేషన్లను ఆహ్వానించింది. అందుకు ఈ నెల 10వ తేదీ చివరి గడువు. భువనగిరి ఖిల్లా ఇతివృత్తాన్ని చాటేలా లోగో రూపకల్పన, క్యాచీ ట్యాగ్‌లైన్‌ను పంపాలని అధికారులు తెలిపారు. స్థానికులతో పాటు దేశవాసులు, ప్రవాస భారతీయులు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. లోగో లేదా ట్యాగ్‌లైన్‌ను లేదా రెండింటినీ రూపొందించి పోటీల్లో పాల్గొనవచ్చు. పోటీల్లో గెలుపొందిన లోగో, ట్యాగ్‌లైన్‌పై పర్యాటకశాఖకు మాత్రమే సంపూర్ణ అధికారం ఉంటుంది. అవసరమైతే మార్పులు చేర్పులు కూడా చేస్తారు. ఆశించిన నాణ్యత మేరకు నామినేషన్లు రాని పక్షంలో ఎంపికలను నిలిపివేసే అధికారం కూడా టూరిజంశాఖకు ఉంది. భువనగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా తీర్చేదిద్దే లక్ష్యంతో కేంద్ర పర్యాటక, సాంస్కృతిక మంత్రిత్వ శాఖ స్వదేశీ దర్శన్ పథకానికి ఎంపిక చేసి రూ.100 కోట్లను విడుదల చేసింది. ఈ మేరకు అభివృద్ధి పనుల డీపీఆర్‌ను ఇంజనీర్ సంస్థ ఎల్అండ్‌టీ రూపొందిస్తోంది. అభివృద్ధి పనులను కూడా ఈ సంస్థనే నిర్వహించే అవకాశం ఉంది. డీపీఆర్‌లో భాగంగా ఖిల్లా అభివృద్ధిలో ప్రజలకు భాగస్వామ్యాన్ని కల్పించే లక్ష్యంతో లోగో, ట్యాగ్ లైన్ పోటీలను నిర్వహిస్తోంది. త్వరలోనే మరిన్ని విభిన్న రకాల పోటీలు, ప్రజాభిప్రాయ సేకరణలు సదస్సులు నిర్వహించనున్నట్టు సమాచారం. లోగో డిజైన్, ట్యాగ్‌లైన్ నామినేషన్లను ఈ నెల 10లోపు dysoyadadri@gmail.com మెయిల్‌కు నామినేషన్లను పంపవచ్చు. పూర్తి వివరాలకు ఇదే వెబ్‌సైట్‌ను చూడాలని అధికారులు తెలిపారు.

ఏడు రోజుల్లో 5,04,883 దరఖాస్తులు

నేడు దరఖాస్తుల స్వీకరణకు ఆఖరు

నల్లగొండ, జనవరి 5: ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అభయహస్తం పథకానికి సంబంధించి వారం రోజుల్లో 5,04,883 దరఖాస్తులు వచ్చాయి. గత నెల 28వ తేదీన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ప్రారంభం కాగా, 31, ఈ నెల 1వ తేదీ సెలవు రోజులు కావడంతో దరఖాస్తులు తీసుకోలేదు. శనివారంతో దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ముగియనుండగా, ఈనెల 17వ తేదీ నాటికి దరఖాస్తుల డేటా ఎంట్రీ చేయనున్నారు. శుక్రవారం వరకు మొత్తం పంచాయతీలు, వార్డులు కలిపి 953 గ్రామ సభలు ఏర్పాటు చేసి దరఖాస్తులు తీసుకున్నారు. జిల్లాలో డిసెంబరు 28న 38,760 దరఖాస్తులు, 29న 38,858, 30న 78,550 దరఖాస్తులు వచ్చాయి. ఈ నెల 2న 93,276 దరఖాస్తులు, 3న 86,104, 4న 90,462, 5వ తేదీ శుక్రవారం మొత్తం 78,873 దరఖాస్తులు వచ్చాయి.

ఉమ్మడి జిల్లాలో ఇప్పటి వరకు 'ప్రజాపాలన' దరఖాస్తులు ఇలా..

తేదీ	యాదాద్రి	సూర్యాపేట	నల్లగొండ	మొత్తం
డిసెంబరు 28	11,132	8,809	38,760	58,701
29	20,475	35,109	38,858	94,442
30	35,474	56,874	78,550	1,70,898
31	సెలవు	-	-	-
జనవరి 1	సెలవు	-	-	-
2	39,033	70,953	93,276	2,03,262
3	42,148	58,271	86,104	1,86,523
4	38,281	51,547	90,462	1,80,290
5	31,319	40,369	78,873	1,50,561
మొత్తం	2,17,862	3,21,932	5,04,883	10,44,677

ఒరిజినల్ గుర్తింపు కార్డుతోనే ఉచితంగా ప్రయాణం

నల్లగొండ, జనవరి 5: మహలక్ష్మి పథకం కింద బాలికలు, మహిళలు, ట్రాన్స్ జెండర్లు ఒరిజినల్ గుర్తింపుకార్డుతోనే ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని ఇన్‌చార్జి కలెక్టర్ హేమంత్ కేశవ్‌పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆధార్‌కార్డుతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నివాస ధ్రువీకరణతో జారీ చేసిన గుర్తింపు కార్డులు, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్ సంక్షేమశాఖ డైరెక్టర్ జారీచేసిన గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒక ఒరిజినల్ కార్డు చూపించాలని కోరారు.



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న డీఆర్డీవో కాళిందిని

మొక్కలు ఎండిపోకుండా కాపాడాలి

కట్టంగూర్, జనవరి 5: నర్సరీలో మొక్కలను సమృద్ధిగా పెంచాలని, అవి ఎండిపోకుండా కాపాడాలని డీఆర్‌డీఏ పీడీ కాళిందిని అన్నారు. శుక్రవారం మండలంలోని కట్టంగూర్, బొల్లేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నర్సరీల్లో మొక్కలు చనిపోకుండా చూడాలని, మండల అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో పోరెండ్ల సునీత, ఎంపీవో పర్వేజ్, ఏపీఎం వినోద, ఏపీవో రామ్మోహన్, కార్యదర్శులు వడ్లకొండ అశోక్, రవి, తదితరులు ఉన్నారు.


లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయం

డీఎంహెచ్‌వో కొండల్‌రావు



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో కొండల్‌రావు

దేవరకొండ, జనవరి 5: లయన్స్‌క్లబ్ సేవలు అభినందనీయమని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కొండల్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. దేవరకొండతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో లయన్స్‌క్లబ్ ఉచిత వైద్య శిబిరాలు నిపుణులైన వైద్యులతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉచిత వైద్య శిబిరాలను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో కూడా ప్రజలకు అన్ని రకాల వైద్యసేవలు అందిస్తున్నట్టు తెలిపారు. ఉచిత వైద్యశిబిరంలో గుండె, మధుమేహ తదితర పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ కే.వీ.ప్రసాద్, లయన్స్‌క్లబ్ నిర్వాహకులు గాజుల రాజేష్, క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పోనం భిక్షమయ్య, జంగయ్య, చంద్రమౌళి, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృష్ణకుమారి, ధనంజయ్య, పాల్గొన్నారు.



జోరుగా క్యాంపు రాజకీయాలు

- నల్లగొండలో 8న అవిశ్వాసం, నేడు క్యాంపునకు కౌన్సిలర్లు
- మునిసిపాలిటీలపై కాంగ్రెస్ కన్ను
- కలిసి వచ్చిన అధికారం, బీఆర్ఎస్‌లో కుమ్ములాటలు

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే స్థానిక సంస్థల్లోనూ పాగా వేసేందుకు కసరత్తులు ప్రారంభమయ్యాయి. వచ్చే ఎంపీ ఎన్నికల్లో గంపగుత్తగా సీట్లు సాధించాలంటే మండల, గ్రామ స్థాయిలో పార్టీ ప్రజాప్రతినిధులు కీలక పదవుల్లో ఉండాలనే యోచనలో కాంగ్రెస్ దిగ్గజాలు ఉన్నారు. ఈ మేరకు అవకాశం ఉన్న మునిసిపాలిటీలు, మండల పరిషత్తుల్లో అవిశ్వాస తీర్మానాలకు తెర లేపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 స్థానాలకు 11 నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గెలుపొందడంతో మునిసిపాలిటీల్లో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్నాయి. నల్లగొండ, యాదాద్రి, సూర్యాపేట జిల్లాల్లో మొత్తం 19 మునిసిపాలిటీలు ఉండగా, అందులో సగానికి పైగా మునిసిపాలిటీల్లో ప్రస్తుత మునిసిపల్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టేందుకు కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. కొంత మంది మునిసిపల్ చైర్మన్లు అసెంబ్లీ ఎన్నికల ముందు బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరగా, మరి కొంత మంది మునిసిపల్ చైర్మన్లు తీర్మానాలు ప్రవేశపెట్టకముందే కాంగ్రెస్‌తో జత కట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, నల్లగొండ

బీఆర్ఎస్‌కు తిరుగులేదని భావించిన చోట అంతర్గత కుమ్ములాటలతో సొంత పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్లపైనా అవిశ్వాసానికి కౌన్సిలర్లు రంగం సిద్ధంచేశారు. అవసరమైతే కాంగ్రెస్ కౌన్సిలర్లకు చైర్మన్ పదవిని కట్టబెట్టేందుకు సైతం వారు వెనకాడటం లేదు. విప్ పేరుతో బీఆర్ఎస్ నేతలు, చైర్మన్లు వారి చేయి దాటిన కౌన్సిలర్లను బెదిరించే ప్రయత్నం చేస్తుండగా, ఈ విషయంలో కలెక్టర్ల నివేదికే ఫైనల్. బీఆర్ఎస్ నేతలు పంపిన విప్ నోటీసులో పలు దోషాలు ఉన్నాయి. అధికార పార్టీ నేతలను కాదని, ఏ కలెక్టర్ నిర్ణయం తీసుకోరని కాంగ్రెస్ పెద్దలు వలస వచ్చిన కౌన్సిలర్లకు భరోసా ఇస్తున్నారు. అవిశ్వాసాలను అపేందుకు ప్రస్తుత చైర్మన్లు హైకోర్టు, విప్ అంటూ చివరి ప్రయత్నాలు చేస్తుండగా, వచ్చిన అవకాశాన్ని వినియోగించుకునేందుకు ప్రభుత్వ ప్లీడర్లు, కలెక్టర్లు, మునిసిపల్ సీనియర్ అధికారులను కాంగ్రెస్ నేతలు సంప్రదించి అవిశ్వాస ప్రతిపాదన, నోటీసులు అన్ని పకడ్బందీగా చేయిస్తున్నారు. పూర్తి బలం ఉన్నా, ముందుచూపుతో కొన్ని చోట్ల అవిశ్వాసానికి ముందు క్యాంపులకు కౌన్సిలర్లను తీసుకెళ్లేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈనెల 8న నల్లగొండ మునిసిపాలిటీలో అవిశ్వాస తీర్మానం ఉండగా బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లను శనివారం హైదరాబాద్‌కు క్యాంపునకు తరలించనున్నట్టు సమాచారం.

- నల్లగొండ మునిపిల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డికి సన్నిహితుడు. భూపాల్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో భారీ ఓట్ల తేడాతో కోమటిరెడ్డిపై ఓడిపోయారు. దీంతో కాంగ్రెస్ నల్లగొండ మునిసిపాలిటీని కైవసం చేసుకునే దిశగా ప్రణాళిక సిద్ధం చేస్తోంది. ఎన్నికల ముందే మునిసిపల్ వైస్ చైర్మన్‌తో పాటు మరో కొంత మంది కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన మునిసిపల్ చైర్మన్‌ను తప్పించేందుకు కాంగ్రెస్ వేగంగా పావులు కదుపుతోంది. నల్లగొండలో మొత్తం 48 వార్డులు ఉండగా, తొలుత బీఆర్ఎస్‌కు 23, కాంగ్రెస్‌కు 18, ఏఐఎంకు 1, బీజేపీకి 6 కౌన్సిలర్ స్థానాలు దక్కాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సమీకరణలు మారడంతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, ఎంఐఎం కౌన్సిలర్లు పలువురు కాంగ్రెస్‌లో చేరడంతో ప్రస్తుతం ఆ పార్టీకి 34మంది కౌన్సిలర్ల బలం ఉంది. బీఆర్ఎస్ బలం 8 స్థానాలకు పడిపోయింది. కౌన్సిలర్ పిల్లి రామరాజును బీఆర్ఎస్ బహిష్కరించింది. బీజేపీలో ఐదుగురు కౌన్సిలర్లు మాత్రమే ఉన్నారు.
- నాగార్జునసాగర్ నియోజకవర్గంలో హాలియా, నందికొండ మునిసిపాలిటీలు ఉండగా వీటిని దక్కించుకునేందుకు కాంగ్రెస్ కౌన్సిలర్లు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. హాలియాలో 12 వార్డులు ఉండగా, బీఆర్ఎస్ 9, కాంగ్రెస్ మూడు స్థానాల్లో విజయం సాధించాయి. ఈ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు కౌన్సిలర్లు యత్నించగా, స్థానికంగా ఉన్న వైశ్య సామాజికవర్గం ఓటు బ్యాంకును దృష్టిలో పెట్టుకొని అవిశ్వాస ప్రతిపాదన వెనక్కి తీసుకోవాలన్న సీనియర్‌నేత జానారెడ్డి సూచనతో ఇక్కడ బ్రేక్ పడింది. బీఆర్ఎస్ చైర్మన్‌కు మాజీ ఎమ్మెల్యే నోముల భగత్‌కు మధ్య వైరం ఉండటం, తాజాగా చైర్మన్‌కు కలిసివచ్చింది.
- నందికొండ మునిసిపాలిటీలో బీఆర్ఎస్‌లోని అసమ్మతి సభ్యులతో కలిసి కాంగ్రెస్ కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. 2వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అనారోగ్యంతో మృతిచెందగా 11 మంది సభ్యులు ఉండగా, మారిన రాజకీయ పరిస్థితుల్లో కాంగ్రెస్‌కు 4, బీఆర్ఎస్‌కు ఏడుగురు ఉన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఏకపక్ష నిర్ణయాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్, కాంగ్రెస్ కౌన్సిలర్లు ఏకమయ్యారు.
- మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మునిసిపాలిటీని కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ ప్రణాళిక సిద్ధం చేసింది. ఇక్కడ 10 వార్డులకు కాంగ్రెస్ ఆరు, బీఆర్ఎస్ మూడు, బీజేపీ ఒకటి చొప్పున దక్కించుకున్నాయి. కాంగ్రెస్ నుంచి చైర్మన్ అయిన చంద్రకళ ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు. తిరిగి అవిశ్వాసం ద్వారా ఈ మునిసిపాలిటీని కాంగ్రెస్ సొంతం చేసుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసింది.
- సూర్యాపేట జిల్లాలోని కోదాడలో చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. మొత్తం 35 వార్డులు ఉండగా, బీఆర్ఎస్ 25, కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలు కలిసి 10 స్థానాల్లో విజయం సాధించారు. ఎమ్మెల్యే ఎన్నికల ముందునుంచి ఇప్పటి వరకు 15 మంది వరకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. ప్రస్తుతం అధికార పార్టీకి 25 మంది కౌన్సిలర్లు ఉండడంతో చైర్మన్ పీఠాన్ని దక్కించుకునేందుకు కార్యాచరణ రూపొందించుకున్నారు. ఈనెల 20న అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరగనుంది.
- నేరేడుచర్లలో మొత్తం 15వార్డులకు కాంగ్రెస్ ఏడు, బీఆర్ఎస్ ఏడు, బీజేపీ ఒక స్థానం దక్కించుకున్నాయి. ఈ స్థానాన్ని దక్కించుకునేందుకు బీఆర్ఎస్, కాంగ్రెస్ పోటీ పడి ఐదుగురు ఎక్స్ అఫీషియో సభ్యులను వినియోగించుకున్నారు. తాజాగా, బీఆర్ఎస్ వైస్ చైర్మన్ శ్రీలతారెడ్డి రాజీనామా చేసి బీజేపీలో చేరి హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగి ఓడిపోయారు. మారిన సమీకరణలతో బీఆర్ఎస్ సభ్యులు కాంగ్రెస్‌లో చేరడంతో పార్టీ బలం 12కు చేరింది.
- హుజూర్‌నగర్‌లోనూ చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధం కాగా, ఆమె కాంగ్రెస్‌లో చేరారు. దీంతో వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసానికి రంగం సిద్ధమైంది. 28 వార్డులకు ప్రస్తుతం కాంగ్రెస్ బలం 18కి చేరింది.
- దేవరకొండ, చిట్యాల, హుజూర్‌నగర్, యాదగిరిగుట్ట, చౌటుప్పల్‌లో చైర్మన్లుగా ఎన్నికైన వారు కాంగ్రెస్‌లో చేరడంతో ప్రస్తుతం వారిపై అవిశ్వాసం లేనట్టే. నకిరేకల్ మునిసిపాలిటీలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేందుకు ఇంకా ఏడాది సమయం ఉంది.


భువనగిరిలో 23న అవిశ్వాస తీర్మాన సమావేశం

యాదాద్రి, జనవరి 5(ఆంధ్రజ్యోతి): భువనగిరి మునిసిపాలిటీలో రాజకీయం రోజురోజుకూ వేడెక్కుతోంది. ప్రస్తుత మునిసిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్యపై సొంతపార్టీకి చెందిన కౌన్సిలర్లతోపాటు ప్రతిపక్ష పార్టీలకు చెందిన కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. గత నెల 30న కలెక్టర్‌కు 31మంది కౌన్సిలర్లు వారి సంతకాలతో అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చారు. ఈ మేరకు 23న ఉదయం 11గంటలకు అవిశ్వాసంపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నట్టు కలెక్టర్ నోటీసులు జారీచేశారు. మునిసిపాలిటీలో మొత్తం 35మంది కౌన్సిలర్లు ఉన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎక్స్‌అఫీషియో సభ్యుడిగా ఉంటారు. అవిశ్వాస ప్రత్యేక సమావేశానికి 24మంది కౌన్సిలర్లు హాజరైతే కోరం సరిపోతుంది. సమావేశాన్ని, ఎన్నికను నిర్వహించేందుకు ఎన్నికల అధికారిగా ఆర్డీవో లేదా జిల్లాస్థాయి అధికారిని కలెక్టర్ నియమించే అవకాశం ఉంది. కోరం లేకుంటే సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేస్తారు. చైర్మన్, వైస్‌చైర్మన్‌పై అవిశ్వాసం తీర్మానాన్ని ఫిబ్రవరి 2023న అప్పటి కలెక్టర్‌కు కౌన్సిలర్లు విన్నవించారు. పలు రాజకీయ పరిణామాల దృష్ట్యా నోటీసులు జారీ కాలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి చెందడటంతో మరోసారి మునిసిపాలిటీలో అవిశ్వాసం తెరపైకి వచ్చింది. గతంలో కేవలం 19మంది కౌన్సిలర్లు మాత్రమే సంతకాలు చేసి అవిశ్వాసం కోరగా, తాజాగా 31మంది కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ కౌన్సిలర్లు కలెక్టర్‌కు విన్నవించడం గమనార్హం. మరోవైపు చైర్మన్, వైస్ చైర్మన్ పదవులను దక్కించుకునేందుకు ఆశావహులు జోరుగా కౌన్సిలర్లతో చర్చలు ప్రారంభించారు.



భువనగిరి మునిసిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై అవిశ్వాసం కోరుతూ అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతిప్రతం ఇస్తున్న కౌన్సిలర్లు (ఫైల్)

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ (ఒక్క రోజు)
శాంతి 70ఎంఎం ఎ/సి - నారాయణగూడ (ఒక్క రోజు)

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
అట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 13న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల





దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా
ఆర్.కె. - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
గలేరియా - పంజాగుట్ట	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆట్రియమ్ - గచ్చిబౌలి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఎస్2 నోవు - మల్లాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఎం.పి మాల్ - కాచిగూడ	టివోలి - సికింద్రాబాద్
జిఎస్ఎమ్ - మదీనగూడ	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	షా షహెన్‌షా - చింతల్
మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	మూవీమ్యాక్స్ - మౌలాలి
మంత్రామాల్- అత్తాపూర్	జె.పి.సినిమాస్ - చందానగర్
సుధా - శాలిబండ	మరియు
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మీ అభిమాన థియేటర్లలో

సంక్రాంతి శుభాకాంక్షలతో
ఈనెల 12న బ్రహ్మాండమైన విడుదల

ADVANCE BOOKING ON 9TH



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అంజలి 70 - సికింద్రాబాద్	కుమార్ ఎ/సి - కాచిగూడ	విమల్ 70 - బాలానగర్
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	మిరాజ్ సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	మిరాజ్ సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంత్రామాల్- అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	సినీ ప్లానెట్ - కొంపల్లి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	షా షహెన్‌షా - చింతల్
ఎస్2 నోవు - మల్లాపూర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ		జె.పి.సినిమాస్ - చందానగర్

వెంకట్రామ - వరంగల్	ప్రతిమ - కరీంనగర్	సినిటౌన్ ఎ/సి - నిజామాబాద్	దేవి 70ఎ/సి - జడ్చర్ల	బేబిలి - మంచిర్యాల
ఏషియన్ ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	సినిమాస్ - ఆర్మూర్	PVN 70 - నల్గొండ	విక్టోరియా - మిర్యాలగూడ
శ్రీదేవి - హన్మకొండ	మహాలోక - గోదావరిఖని	కిన్నెర 70 - కోరుట్ల	శ్రీనివాస - హుజూర్‌నగర్	కిరణ్ - సూర్యాపేట
ఆనంద్ - భూపాలపల్లి	వెంకటేశ్వర - మంచిర్యాల	వెంకటరమణ - మెట్‌పల్లి	దేవి 70 - పిపిఆర్ నర్సంపూర్	జిపిహెచ్ఆర్ 70 - కోదాడ
శాంతి 70 - మర్రిపెడ	సినీమ్యాక్స్ - వికారాబాద్	భద్రాద్రి 70 - భువనగిరి	శ్రీనివాస - నర్సాపూర్	పార్థసారథి - కల్వకుర్తి
లక్ష్మీ 70 ఎ/సి - తొర్రూర్	సంగీత ఎ/సి - పెద్దపల్లి	సుమ - మహబూబ్‌నగర్	శ్రీదేవి 70 - కొత్తకోట	వెంకటరమణ 70 -
పరమేశ్వరి - కొత్తగూడెం	శారద ఎ/సి - సిరిసిల్ల	శ్రీకృష్ణ 70 - మహబూబ్‌నగర్	కమల 70ఎంఎం - భైంసా	సిరూర్‌కాగజ్‌నగర్
శాంతి 70 - పాల్వంచ	లక్ష్మీపూర్ణ 70 - జమ్మికుంట	వెంకటేశ్వర 70 - గద్వాల్	విష్ణురామ - కోదాడ	మరియు
లక్ష్మీ - మహబూబాబాద్	రీతా - నిజామాబాద్	శ్రీమాధవి ఎ/సి - నిజా	వెంకటేశ్వర - కోదాడ	మీ అభిమాన థియేటర్లలో

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

విజయవంతమైన 2వ వారం

తగ్గించిన టికెట్ రేట్లతో **డెవిల్** చూసి ఆనందించండి
సింగిల్ స్క్రీన్ టికెట్ రేటు - 150/-, మల్టీప్లెక్స్ రేటు - 175/- 250/-



సుదర్శన్ 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ/పద్మావతి కాంప్లెక్స్ - కాచిగూడ 11.30,6.15
లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.50,6.30,9.45

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.35,1.10,4.30,7.10,10.40	ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.15,6.30,10.30	మంత్రామాల్- అత్తాపూర్ 10.20,1.15,4.30,10.55
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.40,1.05,4.05,7.50,10.45	గలేరియా - పంజాగుట్ట 1.20,7.00,10.10	సుధా - శాలిబండ 3.55,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.50,2.30,5.35,8.15,11.15	ఐకాన్ - హైటెక్‌సిటీ 12.25,7.00,10.10	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00,4.30,11.10
సినీ ప్లానెట్ - కొంపల్లి 10.55,1.30,4.25,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 12.30,7.40,10.50	మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 12.30,3.45,10.40
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00,1.40,4.35,7.30,10.25	పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.15,7.40,10.50	మిరాజ్ సినిమాస్ - బాలానగర్ 1.00,4.00,10.50
ఏషియన్ రాధిక - కాప్రా 10.40,1.35,4.20,7.35,10.20	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 11.10,1.10,7.40	మిరాజ్ సినిమాస్ - చందానగర్ 1.00,4.00,10.50
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.55,1.35,4.45,7.35,10.35	అట్రియమ్ - గచ్చిబౌలి 1.05,7.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 1.20,7.50,10.40
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 11.00,1.40,4.35,7.30,10.30	ఎస్2 నోవు - మల్లాపూర్ 11.50,7.00,10.10	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.20,4.20,7.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.15,6.00,9.15	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.50,7.30,10.30	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,1.45,4.45,7.45,10.45
షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30	ఎం.పి మాల్ - కాచిగూడ 12.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 10.00,1.30,4.30,7.30,10.30
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.50,1.40,4.35,7.30,10.35	జిఎస్ఎమ్ - మదీనగూడ 12.25,3.30,6.35,9.40	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.50,7.00,10.10	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 12.45,3.50,7.00,10.00	టివోలి - సికింద్రాబాద్ 10.30,1.50,4.50,7.50,10.45
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25,1.05,7.40,10.50	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 12.35,3.40,6.45,9.50	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 2.10,7.45,10.35
ఆర్.కె. - బంజారాహిల్స్ 12.50,7.35,10.45	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.20,4.15,11.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.30,4.30,7.45,10.45
	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.00,1.00,7.50	

ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30,9.30	శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 11.15,6.15	మూవర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	మెట్రో 70 - బహదూర్‌పుర 11.30,2.30,6.30,9.30
తారకరామ 70ఎంఎం - షేపెల్ 11.15,2.15,6.15,9.15	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	కృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00	వెంకటసాయి - కీసర 11.00,2.00,6.00,9.00
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి క.ఎం. ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30	శ్రీసాయిపూజ 70 - మీరారం 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15	బికార్ (ప్రతాప్) - బోరబండ 11.00,2.00,6.00,9.00	మహాలక్ష్మి 70 - కొత్తపేట 11.15,2.30,6.15,9.45	సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
రంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15	శ్రీ రమణ 35 - అంబర్‌పేట 11.15,2.15,6.15,9.15	మహేశ్వరి - మహేశ్వరం 11.00,2.00,6.00,9.00
ఆరాధన 70ఎంఎం - తార్నాక 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	లక్ష్మి 70 ఎంఎం - శంషాబాద్ 11.30,2.30,6.00,9.00	ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

గంధమల్ల రిజర్వాయర్ ఉన్నట్లా..లేనట్లా?



గంధమల్ల గ్రామంలోని గంధమల్ల చెరువు

- సర్వే పనులకే పరిమితం
- 2019 ఫిబ్రవరిలో భూసేకరణ నోటిఫికేషన్
- మొదట 9.8టీఎంసీలుగా తర్వాత 4.2టీఎంసీలుగా ప్రతిపాదనలు
- ఇప్పటివరకు రిజర్వాయర్ నిర్మాణంపై స్పష్టత కరువు
- ఆందోళనలో ముంపు నిర్వాసితులు, రైతులు

యాదాద్రి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వద్ద ప్రతిపాదించిన గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణం ఉన్నట్లా..? లేనట్లా..? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై ప్రభుత్వం నుంచి స్పష్టత లేకపోవడంతో ముంపు నిర్వాసితులు, రైతులు అయోమయంలో పడ్డారు. అసలు ఈ ప్రాజెక్టు స్వరూపంపైనా ఇప్పటివరకు ఎవరికీ కూడా స్పష్టత లేదు. రిజర్వాయర్ నిర్మాణంతో ఎన్ని ఎకరాల భూమి కోల్పోతుంది? ఎన్ని టీఎంసీల సామర్థ్యం? ఏఏ గ్రామాల్లో ఎంత మేరకు భూసేకరణ? అనే అంశాలపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో భూనిర్వాసితులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారికంగా ఈ రిజర్వాయర్ పనులు ఇప్పటికీ సర్వే దశలోనే ఉన్నట్టుగా చూపుతున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసి చేతులు దులుపుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుపై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని ఆశాభావంతో ఉన్నారు. సముద్రమట్టానికి అత్యంత ఎత్తైన ప్రాంతంగా, నదీజలాల సదుపాయం లేని కరువు నేలగా ఉన్న యాదాద్రి భువనగిరి జిల్లాకు గోదావరి జలాల మళ్లింపునకు చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు 14, 15,16 ప్యాకేజీల కింద పనులను ప్రారంభించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 2.50లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే 14, 15వ ప్యాకేజీలో యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధమల్ల వద్ద రిజర్వాయర్ నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించింది. ఎత్తిపోతల లింక్ ప్రాజెక్టులో చివరి(టెయిల్ఎండ్)లో గంధమల్ల, బస్వాపూర్ రిజర్వాయర్లను ప్రతిపాదించారు.

హద్దురాళ్లు వేసి..

ప్రభుత్వం పూర్తి స్థాయి సర్వేకు ఆదేశించడంతో రిజర్వాయర్ నిర్మాణంతో కోల్పోతున్న భూముల్లో ప్రాజెక్టుకు సంబంధించిన హద్దురాళ్లను కూడా ఏర్పాటుచేశారు. అయితే ఇప్పటివరకు ప్రాజెక్టు నిర్మాణ పనులు సర్వేతోనే సరిపోయిందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రిజర్వాయర్ నిర్మాణంపై 2019 ఫిబ్రవరిలో ప్రభుత్వం భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసింది. 232ఎకరాల అటవీ భూమిని సేకరించింది. ఇప్పటివరకు ఈ పనులపై అతిగతీలేదు. ఈ రిజర్వాయర్‌ను మొదటగా 9.8టీఎంసీలుగా నిర్మించాలని ప్రతిపాదనలు సిద్ధం చేసింది. మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి కాలువల ద్వారా 2,450 క్యూసెక్కుల నీరు గంధమల్ల జలాశయానికి చేరేలా ప్రణాళికను రూపొందించారు. డిస్ట్రిబ్యూటరీ కాలువల ద్వారా 6,467ఎకరాలు, ప్రధాన ఎడమకాల్వ(ఎల్ఎంసీ)ద్వారా 37,814ఎకరాలు, కుడికాల్వ(ఆర్ఎంసీ)ద్వారా 19,901 ఎకరాలు సాగునీరు అందించేందుకు అంచనాలు రూపొందించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో గంధమల్ల, బచ్చలగూడెం, ఇందిరానగర్ గ్రామాలు పూర్తిగా ముంపునకు గురవుతుండగా వీరారెడ్డిపల్లిలో దాదాపుగా 1800ఎకరాలు వరకు భూములు కోల్పోయే అవకాశం ఉందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంతో తుర్కపల్లి, బొమ్మలరామారం, రాజపేట, ఆలేరు, బీబీనగర్, యాదగిరిగుట్ట, ఆత్మకూరు మండలాలకు సాగునీరు అందనుంది. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం సాగునీటి నిర్మాణాలపై సమీక్షలు నిర్వహిస్తోంది. ఈ ప్రాజెక్టుపై ఏదో ఒక స్పష్టమైన నిర్ణయం తీసుకుంటుందని ముంపు నిర్వాసితులు ఎదురుచూస్తున్నారు.

కరువు నేలకు గంధమల్లతోనే పరిష్కారం



కరువు నేలకు గంధమల్లతోనే శాశ్వత పరిష్కారం. బంగారు పంటలు పండాల్సిన పంట భూములు సాగునీరు లేక బీళ్లుగా మారాయి. కరువును శాశ్వతంగా దూరం చేయాలంటే గంధమల్ల రిజర్వాయర్ నిర్మాణమే శరణ్యం. గంధమల్లతో రాజాపేట మండలంతో పాటు ఏడు మండలాల పరిధిలోని భూములు సస్యశ్యామలం అవుతాయి.

\- వీరారెడ్డి సర్పంచ్, చల్లూరు, రాజాపేట మండలం

రిజర్వాయర్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించాలి



సాగు, తాగునీరు గంధమల్ల రిజర్వాయర్‌తోనే సాధ్యం. వేల ఎకరాలు సాగు నీరు లేక పడావు పడి కంపచెట్లు, పిచ్చిమొక్కలతో నిండి ఉన్నాయి. సాగు, తాగునీరు అందించేందుకు గంధమల్ల ప్రాజెక్టు ఎన్నో ఏళ్లుగా ఎన్నికల హామీగానే మిగిలింది. రిజర్వాయర్ నిర్మాణంపై ప్రభుత్వం దృష్టి సారించి పూర్తి చేయాలి. రైతులు, ముంపు బాధితులకు స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వం ఉంది.

\- భిక్షపతిగౌడ్, మాజీ జడ్పీటీసీ, రాజాపేట మండలం

4.2టీఎంసీలుగా ప్రతిపాదనలు

గంధమల్ల రిజర్వాయర్‌ను మొదటగా 9.8 టీఎంసీలుగా నిర్మించేందుకు ప్రణాళికను సిద్ధం చేశారు. అయితే 4.2టీఎంసీలకు తగ్గిస్తూ బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయించి ఈమేరకు ప్రతిపాదనలు రూపొందించింది. నిర్మాణ పనులు కాంట్రాక్టర్ అప్పగించినా ఇప్పటివరకు ఎలాంటి పనులు కూడా మొదలు పెట్టలేదు. కాళేశ్వరం 14, 15ప్యాకేజీలో ఈ రిజర్వాయర్ నిర్మాణం చేపడుతారా? లేదా అన్నది ఇరిగేషన్ శాఖ అధికారుల వద్ద స్పష్టమైన సమాచారం లేదు. ప్రభుత్వ వెబ్‌సైట్ ఇంటిగ్రేటెడ్ ల్యాండ్ రికార్డు మేనేజ్‌మెంట్ సిస్టం(ఐఎల్ఆర్ఎంఎస్) నుంచి ముంపు భూమి సర్వే నెంబర్లను తొలగించారు. భూసేకరణ జరగలేదని, పరిహారం లెక్క తేలలేదని, సర్వే నెంబర్ల తొలగించారని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రాజెక్టుపై స్పష్టత లేకపోవడంతో ముంపు గ్రామాల్లో కొత్త ఇళ్లను నిర్మించుకోలేకపోతున్నారు. బోర్లు వేయాలన్నా ఆలోచిస్తున్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణంపై ఇప్పటికైనా ప్రభుత్వం స్పష్టతనిస్తుందని గ్రామస్థులు, రైతులు ఆశాభావంతో ఉన్నారు.

మతిస్థిమితం లేని మహిళ హత్యకేసులో

జీవితఖైదు శిక్ష, జరిమానా



శిక్షకు గురైన నేరస్థుడు మహ్మద్ అన్వర్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 5: మతిస్థిమితం లేని మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన సంఘటనలో నేరస్తుడిగా రుజువైన వ్యక్తికి జీవిత ఖైదు శిక్షతో పాటు, రూ.రెండు వేలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చింది. చౌటుప్పల్ రూరల్ సీఐ ఎం.మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. భూదాన్ పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో 2023 జూన్ 13వ తేదీ రాత్రి వైన్‌షాప్ ఎదురుగా బిల్డింగ్ సెల్లార్‌లో మతిస్థిమితం లేని మహిళ అనుమానాస్పద మృతి ఘటనపై 2023 జూన్ 14వ తేదీ పోచంపల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసు 121/2023, యూ/ఎస్: 376, 302 ఐపీసీ నమోదు చేశారు. శాస్త్ర సాంకేతిక ఆధారాలతో పరిశోధన ప్రారంభించి నేరస్థుడిని పట్టుకొని, విచారణ జరిపారు. పరిశోధనలో నేరస్థుడు సదరు మహిళను అత్యాచారం చేసి, బండరాయికి తలను మోది హత్య చేసినట్లు ఒప్పుకున్నాడని సీఐ తెలిపారు. నేరస్థుడిని 2023 జూన్ 16వ తేదీన భువనగిరి డీసీపీ రాజేష్ చంద్ర, చౌటుప్పల్ ఏసీపీ మొగులయ్య ఆధ్వర్యంలో పరిశోధన అధికారి చౌటుప్పల్ సీఐ మహేష్, పోచంపల్లి ఎస్ఐ విక్రం రెడ్డి తమ సిబ్బందితో అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. బాధితురాలు(55) చిన్నరావిరాల గ్రామానికి చెందిన మతిస్థిమితం లేని మహిళగా గుర్తించారు. మహ్మద్ అన్వర్ (34) అనే నిందితుడు బీహార్ రాష్ట్రం, ముజఫర్ జిల్లా ఉర్హాని పీఎస్ పరిధిలోని దోధి రథన్ గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అధికారులు ఈ కేసుకు శాస్త్ర సాంకేతిక ఆధారాలు, సరైన సాక్ష్యాధారాలతో పరిశోధన ముగించి తుది నివేదికను 2023 సెప్టెంబరు 8వ తేదీన కోర్టుకు అందజేశారు. ఈ కేసును ఫస్ట్ ఏడీజే ఫాస్ట్ ట్రాక్ భువనగిరి కోర్టులో ట్రయల్ జరిపించగా అడిషనల్ పీపీ దామోదర్‌రెడ్డి పోలీస్ వారి తరుపున వాదించారు. ఈ విచారణలో నేరస్థుడికి జీవిత ఖైదు కఠిన కారాగార శిక్షతోపాటు రూ. 2వేలు జరిమానా విధిస్తూ కోర్టు శుకరవారం తీర్పునిచ్చిందని సీఐ మహేష్ తెలిపారు.

---

13 కిలోమీటర్ల దూరం..

ఐదు నిమిషాల్లో ఔషధాలు

- వైద్యానికి సాంకేతికత తోడు
- అత్యవసర సేవలకు డ్రోన్
- పీహెచ్‌సీల నుంచి శ్యాంపిల్స్, మందుల పంపిణీకి చర్యలు

యాదాద్రి, జనవరి 5 (ఆంధ్రజ్యోతి): రోగులకు అత్యవసరంగా పరీక్షలు చేయాలన్నా...మందులు కావాలన్నా సంబంధిత ఆస్పత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకూ పెరుగుతుండటంతో, వైద్య రంగానికి సాంకేతికతను తోడు చేసుకునేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇందులో భాగంగా అత్యవసర సేవలందించేందుకు ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి రోగులకు సంబంధించిన శ్యాంపిల్స్, మందుల పంపిణీ ఇక నుంచి డ్రోన్‌ల ద్వారా సరఫరా చేసేందుకు ఓ ఔత్సాహిక బృందం ట్రయల్‌రన్ చేపట్టింది. రోగులకు అత్యవసర సేవలందించేందుకు యాదాద్రిభువనగిరి జిల్లా బీబీనగర్ ఎయిమ్స్ ఆధ్వర్యంలో తగిన చర్యలు చేపడుతోంది. ఆస్పత్రుల్లోని రోగుల నుంచి సేకరించిన పలు శాంపిళ్లను వేగంగా ల్యాబ్‌కు పంపించి పరీక్షలు చేయడంతోపాటు మందులను తరలించేందుకు డ్రోన్ సేవలను వినియోగించనుంది. ఈ మేరకు గత మూడురోజులుగా భువనగిరి, బీబీనగర్ మండలాల పరిధిలోని పీహెచ్‌సీల నుంచి ట్రయల్‌రన్ నిర్వహించింది. పైలెట్ ప్రాజెక్టు కింద ఎయిమ్స్ నుంచి భువనగిరి మండలం బొల్లేపల్లి పీహెచ్‌సీకి, అక్కడ నుంచి భువనగిరి ఆసుపత్రికి 25కిలోల బరువు ఉన్న మందులను డ్రోన్ ద్వారా సరఫరా చేశారు. ఎయిమ్స్ నుంచి భువనగిరికి 13కిలోమీటర్లు ఉంటుంది. డ్రోన్ ద్వారా మందుల పంపిణీకి కేవలం 5నిమిషాల సమయం మాత్రమే పడుతుంది. బీబీనగర్ మండలం కొండమడుగు, బొమ్మలరామారం మండలం కేంద్రంలోని పీహెచ్‌సీలను పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసింది. ఆసుపత్రుల్లో క్షయతోపాటు ఇతర రోగులకు సంబంధించిన శ్యాంపిల్స్‌ను డ్రోన్ ద్వారా భువనగిరి ఏరియా ఆస్పత్రిలోని ల్యాబ్‌కు పంపించి, పరీక్షలు చేపట్టి.. పరీక్షల వివరాలతో పాటు మందులను కూడా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ ట్రయల్ రన్ విజయవంతం అయిన పక్షంలో మందుల సరఫరాకు వైద్య ఆరోగ్యశాఖ, ఎయిమ్స్ ఒప్పందం కుదుర్చుకోనుంది. ఎయిమ్స్ పరిసరాల్లోని ఆస్పత్రులకు అత్యవసరంగా రోగులకు సంబంధించి పలు పరీక్షల శాంపిళ్లు, మందుల సరఫరాకు కేవలం 10నిమిషాలలోపే సమయం పడుతుందని ట్రయల్‌రన్‌లో తేలింది. కేంద్ర ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో త్వరలోనే డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయి.



బీబీనగర్‌లోని ఎయిమ్స్ వద్ద డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఔత్సాహిక బృందం సభ్యులు

విద్యుత్ మోటర్ల కేబుల్ దొంగల ముఠా అరెస్ట్

రెండు బైక్‌లు, ఒక ఆటో సీజ్, రూ.6.75 లక్షలు స్వాధీనం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న అదనపు ఎస్పీ నాగేశ్వరరావు

గరిడేపల్లి, జనవరి 5: నాగార్జునసాగర్ ఎడమకాల్వ పరిధిలోని తూముల వద్ద బేరింగ్‌లు, వ్యవసాయ విద్యుత్ మోటర్లు దొంగిలిస్తున్న ముఠా పోలీసులకు చిక్కింది. శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను అదనపు ఎస్పీ నాగేశ్వరరావు తెలిపారు. సాగర్ ఎడమకాల్వ పరిధిలోని ఎర్రకుంట, కొత్తగూడెం, ఖుతుబ్‌షాపురం, లచ్యాతండ, కపూర్యతండ, గడ్డిపల్లి, అప్పన్నపేట గ్రామాల్లో రైతులకు సంబంధించిన విద్యుత్ మోటర్లను పగులగొట్టి అందులోని కాపర్ వైర్లు, కేబుల్ వైర్లను చోరీచేయడంపై ఫిర్యాదులు అందాయన్నారు. కాల్వలకు ఉండే తూములకు బిగించిన పెద్ద బేరింగ్‌లను కూడా దొంగిలించి విక్రయిస్తుండటంతో రైతులు ఇచ్చిన సమాచారం మేరకు ముఠా సభ్యులను పట్టుకున్నట్లు తెలిపారు. నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ సమీపంలోని తిరుమలగిరి మండలం నేతాపురానికి చెందిన పసుపులేటి రాంబాబు, బుర్రి బంగారు, తన్నీరు నర్సింహ, తన్నీరు అంజి, పొదిల నవీన్, నిడమనూరు మండల కుంటిగొర్ల గ్రామానికి చెందిన సంధ్రాల అశోక్, సంధ్రాల సైదులు, మాడ్గులపల్లి మండలం ఆగామోత్కూరు గ్రామానికి చెందిన అవిరెండ్ల రిత్విక్ ముఠాగా ఏర్పడి సాగర్ ఎడమకాల్వ పరిధిలో మిర్యాలగూడ, మునగాల, గరిడేపల్లి ఖమ్మం, ముదిగొండ ప్రాంతాల్లో ఈ ముఠా సంచరిస్తూ గత కొద్ది రోజులుగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇటీవల 23 ప్రాంతాల్లో తూములకు సంబంధించిన బేరింగ్‌లు, వ్యవసాయ మోటర్లలోని కాపర్ తీగను దొంగిలించారన్నారు. వీరు దొంగిలించిన మోటర్లలోని కాపర్ వైరు, బేరింగ్‌లను వేములపల్లి, కేశరాజుపల్లి గ్రామాల్లోని వ్యక్తులకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారన్నారు. ముఠాలో ఎనిమిది మంది ఉండగా ఐదుగురిని అరెస్టు చేశామని, వారినుంచి నుంచి కాపర్ తీగ, బేరింగ్‌లను కొనుగోలు చేసిన ఇద్దరు వ్యక్తులను కూడా అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.6.75లక్షల నగదు, రెండు బైక్‌లు, ఐదు కిలోల రాగి తీగ, ఒక ఆటోను స్వాధీనం చేసుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. ముఠా సభ్యులు ముగ్గురు పొదిల నవీన్, సంబరాల సైదులు, తన్నీరు అంజి పరారీలో ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ వెంకటరెడ్డి, పాల్గొన్నారు.

నేత్రపర్వంగా ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవ



యాదగిరిగుట్ట ప్రధానాలయంలో లక్ష్మీనృసింహుల తిరుకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

యాదగిరిగుట్ట, జనవరి 5: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రంలో శుక్రవారం స్వామికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవం నేత్రపర్వంగా కొనసాగాయి. ప్రభాతవేళ సుప్రభాతంతో స్వయంభువులను మేల్కొలిపిన అర్చకులు నిత్యపూజలు ఆరంభించి గర్భగుడిలోని సువర్ణ ప్రతిష్ఠా అలంకార కవచమూర్తులను 108 బంగారు పుష్పాలతో అర్చించారు. ప్రధానాలయ ఉత్తర దిశలోని మొదటి ప్రాకార మండపంలో తిరుప్పావై పర్వాలు వైభవంగా కొనసాగాయి. సాయంత్రం ప్రధానాలయంలో కొలువుదీరిన ఆండాళ్ అమ్మవారిని పట్టువస్త్రాలు, బంగారు, ముత్యాలు, వజ్రాభరణాలతో దివ్యమనోహరంగా అలంకరించిన ఆచార్యులు ఊంజల్ సేవలో తీర్చిదిద్ది ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవను ప్రధానాలయ తిరువీధుల్లో ఊరేగించారు. అనుబంధ ఆలయమైన పాతగుట్ట లక్ష్మీనృసింహుడి సన్నిధిలో స్వామికి సువర్ణ పుష్పార్చనలు, ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవోత్సవం వైభవంగా నిర్వహించారు. వివిధ విభాగాల ద్వారా రూ.17,05,722 ఆదాయం ఆలయ ఖజానాకు సమకూరినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.

యాదగిరీశుడి సేవలో మాజీ గవర్నర్ నరసింహన్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రాన్ని మాజీ గవర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్ దంపతులు శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. క్షేత్ర సందర్శనకు విచ్చేసిన ఆయనకు అర్చకబృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆయన ముఖమండపంలోని ధ్వజస్తంభాన్ని దర్శించుకుని గర్భాలయంలో స్వయంభువుల చెంత ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పూజల అనంతరం ప్రధానాలయ ముఖమండపంలో అర్చకులు, వేద పండితులు ఆయనకు చతుర్వేద ఆశీర్వచనం నిర్వహించారు. దేవస్థాన ఈవో రామకృష్ణారావు ఆయనకు స్వామివారి అభిషేకం లడ్డూ ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

మట్టపల్లిలో వైభవంగా నృసింహుడి కల్యాణం

మఠంపల్లి, జనవరి 5: సూర్యాపేట జిల్లా మట్టపల్లి క్షేత్రంలో శ్రీరాజ్యలక్ష్మీ, చెంచులక్ష్మీ సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యశాశ్వత కల్యాణాన్ని అర్చకులు వేదమంత్రాల నడుమ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఆలయంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, రక్షాబంధనం, రుత్విగ్వరణం, పంచగవ్యప్రాసన అనంతరం స్వామివారికి మాంగల్యధారణ, తలంబ్రాలు ఘట్టంతో నిత్య కల్యాణాన్ని అత్యంత వైభవంగా జరిపించారు. అనంతరం భక్తులకు నీరాజనమంత్రపుష్పాలతో మహానివేదన చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు చెన్నూరి విజయ్‌కుమార్, మట్టపల్లిరావు అర్చకులు తూమాటిశ్రీనివాసాచార్యులు, పద్మనాభాచార్యులు, కృష్ణామాచార్యులు, రామాచార్యులు, ఫణిభూషణమంగాచార్యులు, నరసింహామూర్తి, లక్ష్మీనరసింహామూర్తి,సీతరామశాస్త్రీ, శేషగిరిరావు, రాజేష్, రమేష్ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృతి

మూడు గొర్రెలకు తీవ్ర గాయాలు

భువనగిరి రూరల్, జనవరి 5: యాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని నందనం శివారులో కుక్కల దాడిలో ఐదు గొర్రెలు మృత్యువాతపడ్డాయి. మరో 3 గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. సంఘటన గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన తెల్జూరి మల్లేష్ గొర్రెల మంద వద్ద గొర్రెలను సంరక్షిస్తుండగా కుక్కలు వాటిపై దాడి చేయడంతో 5 గొర్రెలు మృతి చెందాయి. మరో 3 గొర్రెలు గాయపడ్డాయి.

దాదాపు రూ.25 వేల నష్టం వాటిల్లిందని బాధితుడు పేర్కొన్నా డు. నందనం, నాగిరెడ్డిపల్లి గ్రామాల్లో కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నష్టపోయిన బాధితుడికి పరిహారం అందజేయాలని మాజీ సర్పంచ్ నాగెళ్లి మాధవి సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు.

అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరించాలి

నల్లగొండ, జనవరి 5: తమ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ డీగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రి డి.శ్రీధర్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా అతిథి అధ్యాపకులను ప్రతి ఏడాది ఆటో రెన్యువల్ చేయాలని కోరారు. కన్సాల్‌డేటెడ్ వేతనం ఇస్తూ 12 నెలలు కొనసాగించాలన్నారు. ఏ సంవత్సరం కూడా 8 నెలల కన్నా ఎక్కువ వేతనం తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రెగ్యులర్ అధ్యాపకుల మాదిరిగానే తమకు సమాన వేతనం రావడం లేదని పేర్కొన్నారు. కార్యక్రమంలో అతిథి అధ్యాపకుల సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి : ఎస్‌ఎఫ్‌ఐ

దేవరకొండ, జనవరి 5: పదేళ్ల తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, నూతన ప్రభుత్వం వెంటనే సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కోశాధికారి వట్టిపు శివకుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలో పలు విద్యాసంస్థల్లో ఏఐఎస్‌ఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామాల్లో పాఠశాలలు కావాలని, సంక్షేమ హాస్టళ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్‌ఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో సిద్దార్థ్, వరికుప్పల ఆంజనేయులు, అనిల్, సైదులు, విజయ్,అరవింద్, మధు, భాను పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం : కూసుకుంట్ల



సమావేశంలో మాట్లాడుతున్న కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి

మర్రిగూడ, జనవరి 5: ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం, కార్యకర్తలు అధైర్యపడవద్దని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మర్రిగూడ మండలకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటానని, ఏ ఒక్కరూ నిరాశపడవద్దని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలుచేయాలని అన్నారు. కార్యకర్తలు పార్టీని బలోపేతం చేయడానికి సైనికుల్లా పనిచేయాలని పార్టీ పునర్నిర్మాణం కోసం కృషి చేయాలన్నారు. బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి దిశానిర్దేశం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకురాలు పాల్వాయి స్రవంతిరెడ్డి, నాంపల్లి, మర్రిగూడ మండలాల ఎంపీపీలు మెండు మోహన్‌రెడ్డి, ఏడుదొండ్ల శ్వేతరవీందర్‌రెడ్డి, జడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, అనంత రాజుగౌడ్, దంటు జగన్, లపంగి నర్సింహ, ఉరుపక్క నగేష్, దాసరి గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ కీలకం



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న దస్రునాయక్

చండూరు, జనవరి 5: విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ విద్య చాలా కీలకమని ఇంటర్ బోర్డు జిల్లా అధికారి దస్రునాయక్ అన్నారు. చండూరులో డాన్‌బాస్కో కళాశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి ముచ్చటించారు. అనంతరం కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఈ దశను అధిగమిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని, ఆ దిశగా పయనించాలని సూచించారు. క్రీడలతో విద్యార్థులకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తుందన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బాలశౌరి, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ స్థాయిలో సాందీప్ హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

నల్లగొండ, జనవరి 5: అంతర్జాతీయ సైన్స్ పరీక్ష ఫలితాల్లో జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో గల సాందీప్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. అక్టోబరులో నిర్వహించిన ఆన్‌లైన్‌లో నిర్వహించిన పరీక్ష ఫలితాలు శుక్రవారం వెల్లడించారు. ఆ ఫలితాల్లో సాందీప్ పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబరిచి బంగారు పతకాలు సాధించి రెండో స్థాయి పరీక్షకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ సత్యనారాయణరెడ్డి తెలిపారు. ఎన్‌ఎస్‌వో అంతర్జాతీయ ర్యాంకులు సాధించిన వివరాలను వెల్లడించారు. నవదీప్, మణితేజ, బి.శివ, ఆలియా సదీయా, యోగేందర్, పి.నిత్యశ్రీ, కె.ఇందు, పి.లావణ్య, ఏ.శ్రీజ, కె.ఉమేష్‌రెడ్డి, దీక్షశ్రీ, పి.రేష్మా, యశ్విని, జి.సింధు, సీహెచ్.నవ్య, జె.కృష్ణశ్రీ, ఆర్.దీక్షిత్, కె.విఘ్నేష్ ఉన్నట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు అందుకున్న విద్యార్థులను యాజమాన్యం అభినందించింది.

పాదయాత్రకు స్వాగతం పలికిన నాయకులు

నార్కట్‌పల్లి, కట్టంగూరు, జనవరి 5: ఇటీవల జరిగిన ఎన్నికల్లో నల్లగొండ, నకిరేకల్, మునుగోడు ఎమ్మెల్యేలుగా కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వేముల వీరేశం, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిలు ఘనవిజయం సాధించిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు చేపట్టిన పాదయాత్ర మొక్కును శుక్రవారం చెల్లించుకున్నారు. యూనివర్సిటీ నుంచి నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టులోని పార్వతీజడల రామలింగేశ్వరస్వామి ఆలయం వరకు పాదయాత్ర చేపట్టారు. వారి పాదయాత్ర కట్టంగూరుతో పాటు నార్కట్‌పల్లి మీదుగా వెళ్తుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఆయా కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తు ఊశయ్య, ఎంపీటీసీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, నట్టు సత్తయ్య, జెరిపోతల భరత్, ప్రజ్ఞాపురం సత్తి, సమద్, కట్టంగూరులో ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, ఎంపీటీసీ మాద యాదగిరి, పట్టణ అధ్యక్షుడు చెరుకు యాదగిరి, నాయకులు సుంకరబోయిన నర్సింహ, రెడ్డిపల్లి సాగర్, గట్టిగొర్ల సత్తయ్య, శేఖర్, వీరస్వామి, అంజన్‌కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అభిమానంతో విద్యార్థులు పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని కొనియాడారు.

అర్హులందరికీ ఆరు గ్యారంటీలు

'ప్రజాపాలన'లో ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి



నార్కట్‌పల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

ఆంధ్రజ్యోతి - న్యూస్ నెట్‌వర్క్: ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన లబ్ధిదారులందరికీ ఆరు గ్యారంటీల పథకాలు అందుతాయని ఎమ్మెల్యేలు వేముల వీరేశం, కుందూరు జైవీర్‌రెడ్డి, బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. జిల్లాలోని ఆయా నియోజకవర్గ కేంద్రాల్లోని మండలాల్లో శుక్రవారం నిర్వహించిన ప్రజాపాలన సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలుచేసేందుకే సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. దరఖాస్తుదారుల్లో అర్హులను ఎంపిక చేసి అభయహస్తం పథకాలను అందించనున్నట్లు తెలిపారు. తామిచ్చిన హామీలను నమ్మి ప్రజలు ఓట్లు వేసి అధికారమిచ్చారని వారికి సేవకుల్లా ఉంటూ సమస్యలను పరిష్కరిస్తూ అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అన్నారు.

● కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అందించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని చేపట్టారని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కట్టంగూరు, నార్కట్‌పల్లి మండలాల్లో పలు గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలను విడతల వారీగా లబ్ధిదారులందరికీ అందజేస్తామన్నారు. సమావేశాల్లో ఎంపీపీ జెల్లా ముత్తిలింగం, మండల ప్రత్యేకాధికారి విజయేందర్‌రెడ్డి, ఎంపీడీవో పోరెండ్ల సునీత, సర్పంచ్ చనగోని సతీష్, ఎంపీటీసీ యాదగిరి పాల్గొన్నారు.

● కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే రెండు గ్యారంటీలను అమలు చేసిందని, మిగతా వాటిని కూడా అమలు చేయనున్నట్లు నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని తిరుమలగిరి(సాగర్), హాలియా, నిడమనూరు, మాడ్గులపల్లి, పెద్దవూర మండలాలలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో ఆయన పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో తిరుమలగిరి (సాగర్)లో డీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గడ్డం సాగర్‌రెడ్డి, జిల్లా నాయకులు యడవెల్లి వల్లభ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్, హాలియాలో ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, ఎంపీడీవో లక్ష్మి, తహసీల్దార్ జయశ్రీ, వెంకట్‌రెడ్డి, చంద్రారెడ్డి, నిడమనూరులో మండల నోడల్ అధికారి ప్రతాప్‌నాయక్, ఎంపీడీవో ప్రమోద్‌కుమార్, జడ్పీటీసీ రామేశ్వరి, అంకతి సత్యం, మాడ్గులపల్లిలో పీసీసీ జనరల్ సెక్రటరీ కొండేటి మల్లయ్య, ఎంపీడీవో జితేందర్‌రెడ్డి, సర్పంచ్ కాటెపల్లి సరిత, పెద్దవూరలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి శేఖర్‌రెడ్డి, ఎంపీపీ చెన్ను అనురాధాసుందర్‌రెడ్డి, ఎంపీడీవో విజయకుమారి, సర్పంచ్ లింగయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

● రేషన్‌కార్డు లేని వారు కూడా అభయహస్తం ఆరు గ్యారంటీ పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలంలోని వాటర్‌ట్యాంక్‌తండాలో ప్రజాపాలన కార్యక్రమంలో ఆయన దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

● కేతేపల్లిలో ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, సింగిల్‌విండో చైర్మన్ బోళ్ల వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. మండలంలోని ఇప్పలగూడెం గ్రామంలో 305 దరఖాస్తులను స్వీకరించినట్లు ఎంపీడీవో హరికృష్ణ, ఏఈఆర్‌డబ్ల్యూఎస్ మౌనిక తెలిపారు.

● తిప్పర్తి మండల పరిధిలోని తానేదార్‌పల్లి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీఫ్లోర్ లీడర్ పాశం రాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహేందర్‌రెడ్డి, సర్పంచ్ కారె హరికృష్ణ, డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

● నాంపల్లి, గుర్రంపోడు మండలాల్లో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఏవీ.రెడ్డి, వైస్ ఎంపీపీ పానగంటి రజినివెంకన్నగౌడ్, ఎంపీడీవో శేషుకుమార్, తహసీల్దార్ దేవాసింగ్, గుర్రంపోడులో తహసీల్దార్ తౌఫిక్ అహ్మద్, ఎంపీడీవో సుధాకర్, జడ్పీటీసీ గాలి సరిత రవికుమార్, సర్పంచ్ మస్రత్ జహా సయ్యద్ మియా తో పాటు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● **నాగార్జునసాగర్:** నందికొండ మునిసిపాలిటీలో ఒక రోజు ముందుగానే ప్రజాపాలన కార్యక్రమం ముగిసింది. షెడ్యూల్ ప్రకారం 12వ వార్డులో దరఖాస్తుల స్వీకరణ ఉన్నప్పటికీ శనివారం చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై అవిశ్వాస తీర్మానం ఉండటంతో ఒక రోజు ముందుగానే దరఖాస్తులు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఏవో సందీప్‌కుమార్, బాలాజీనాయక్, నాయకులు బ్రహ్మారెడ్డి, శరత్‌రెడ్డి పాల్గొన్నారు.



హాలియా: ప్రజాపాలనలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి



మిర్యాలగూడలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



నాంపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న జడ్పీ సీఈవో ప్రేమ్‌కరణ్‌రెడ్డి

వివిధస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు



అయేషా, నాదెండ్ల కీర్తి



మల్లికంటి గణేష్



తగుళ్ల కార్తీక్



మాయెరాఖుల్సూమ్

నిడమనూరు, హాలియా, జనవరి 5: మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. మోడల్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న 14వ మైలు చెక్‌పోస్టుకు చెందిన షేక్ అయేషా, నాదెండ్ల కీర్తి అనే ఇద్దరు విద్యార్థినులు అండర్ 17 బాలికల విభాగంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కాగా, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న నిడమనూరుకు చెందిన మల్లికంటి గణేష్ అనే విద్యార్థి కూడా అండర్ 17 బాలుర విభాగంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యాడు. ఇందులో అయేషా అనే విద్యార్థిని బాలికల విభాగంలో తెలంగాణ రాష్ట్ర జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించడం విశేషం. రాజస్థాన్ రాష్ట్రంలోని జైపూర్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అండర్ 17 జాతీయస్థాయి బాలికల కబడ్డీ పోటీల్లో షేక్ అయేషా, నాదెండ్ల కీర్తి రాష్ట్రం తరఫున ఆడనున్నారు. అదేవిధంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఈ నెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్న జాతీయస్థాయి బాలుర కబడ్డీ పోటీల్లో మల్లికంటి గణేష్, హాలియా జడ్పీ హైస్కూల్‌కు చెందిన తగుళ్ల కార్తీక్ ఎంపికయ్యారు. జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన తమ పాఠశాల విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్‌లో గిశెట్టి రంజిత, పీడీ బెజవాడ గిరివరప్రసాద్, అధ్యాపక సిబ్బంది అభినందించారు. కార్తీక్ ఎంపికపై హెచ్‌ఎం గుండా కృష్ణమూర్తి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ వెంకట్‌రాంరెడ్డి, హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

పట్టణ విద్యార్థినికి కాంస్య పతకం

మిర్యాలగూడటౌన్: జాతీయస్థాయి పోటీల్లో పట్టణంలోని ఎస్‌ఆర్ డీజీ పాఠశాల విద్యార్థిని మాయెరాఖుల్సూమ్ కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపాల్ శ్రీను తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తైక్వాండో పోటీల్లో అండర్-14, 26 కేజీల బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రతిభ చూపిన ఆరో తరగతి విద్యార్థిని మాయెరా సిల్వర్ మెడల్ సాధించి తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందన్నారు. అనంతరం మాయెరాను తల్లిదండ్రుల సమక్షంలో అభినందించారు.

చికిత్స పొందుతూ గీతకార్మికుడు మృతి

చింతపల్లి, జనవరి 5: తాటిచెట్టు పైనుంచి పడి తీవ్రంగా గాయపడిన ఓ గీతకార్మికుడు చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఏఎస్‌ఐ చంద్రారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు గినుకుంట్ల వెంకటయ్యగౌడ్ (52) తనకున్న వ్యవసాయంతో పాటు గీతవృత్తి చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. గురువారం కూడా యథావిధిగా సాయంత్రం తన పొలం వద్ద ఉన్న తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు జారి కింద పడ్డాడు. సమీపంలో ఉన్న వారు గమనించి విషయాన్ని కుటుంబసభ్యులకు తెలియజేశారు. అతడిని వెంటనే వీటీనగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడు వెంకటయ్యగౌడ్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. శుక్రవారం మృతుని భార్య యాదమ్మ ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని దేవరకొండ సివిల్ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ చంద్రారెడ్డి తెలిపారు.

విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధం

● రూ. 5.23 లక్షలు అగ్నికి ఆహుతి

చిట్యాలరూరల్, జనవరి 5: విద్యుదాఘాతంతో గుడిసె దగ్ధమై సామగ్రితో పాటు రూ.5.23 లక్షల నగదు, బంగారు నగలు, భూమి పత్రాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదం చిట్యాల మండలం బోయగుబ్బలో శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... బోయగుబ్బకు చెందిన బొల్లం లింగయ్య వ్యవసాయాన్ని సాగు చేసుకుంటూ గుడిసెలో తల్లి, భార్య, కుమారుడితో నివసిస్తున్నాడు. వ్యవసాయ పనుల నిమిత్తం పొలంలో వరినాట్లు వేసేందుకు అందరూ వెళ్లారు. తాను నివసిస్తున్న గుడిసె పక్కన నూతనంగా ఇంటిని నిర్మించుకుంటున్నారు. గుడిసెలో ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం జరగడంతో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు ఆర్పేందుకు యత్నించినా గుడిసె పూర్తిగా దగ్ధమైంది. నూతనంగా నిర్మించుకునేందుకు పత్తిని విక్రయించగా వచ్చిన సుమారు రూ.5.23 లక్షల నగదును లింగయ్య తన గుడిసెలోనే దాచుకున్నాడు. గుడిసె దగ్ధమవడంతో నగదు బూడిదైంది. అంతేకాక సుమారు నాలుగున్నర తులాల బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు, వ్యవసాయ భూమికి సంబంధించిన పట్టాదారు పాసు పుస్తకాలతో పాటు ఇతర పత్రాలు అగ్గికి ఆహుతయ్యాయి. గుడిసె దగ్ధమైన విషయాన్ని స్థానికులు లింగయ్యకు తెలియజేయగా హుటాహుటినా ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నికి ఆహుతవుతున్న గుడిసెను చూసిన లింగయ్య కుటుంబం కన్నీరు మున్నీరైంది. నగదు, బంగారం, ఆస్తి పత్రాలు దుస్తులు కాలిపోవడంతో వారు నిరాశ్రయులయ్యారు. స్థానికులు లింగయ్య కుటుంబాన్ని ఓదార్చారు. గుడిసె దగ్ధమైన సంఘటనపై బొల్లం లింగయ్య చిట్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ ఇరుగు రవి బోయగుబ్బలో దగ్ధమైన గుడిసెను పరిశీలించారు.

నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ల పంపిణీ

తిరుమలగిరి(సాగర్), జనవరి 5: నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో అర్హులైన వారికి ఉచితంగా కుట్టు మిషన్లను శుక్రవారం పంపిణీ చేశారు. గ్రామంలో మూడు నెలలుగా మహిళలకు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హులైన పది మందికి కుట్టుమిషన్లను అందజేశారు. అనంతరం ట్రస్ట్ బాధ్యుడు జీఎల్‌ఎన్.రావు మాట్లాడుతూ మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం ట్రస్ట్ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుండాల రవి, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, గ్రామస్థులు, ట్రస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కరెంట్ మీటర్లు మంజూరు చేయాలి

దేవరకొండ, జనవరి 5: దేవరకొండ పట్టణ శివారు కొండబీమనపల్లి వద్ద కేటాయించిన 544 డబుల్ బెడ్‌రూం ఇళ్లకు కరెంట్ మీటర్లు మంజూరు చేయాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జిల్లా అధ్యక్షుడు ఎర్ర ఆంజనేయులు కోరారు. శుక్రవారం దేవరకొండ ఏడీఏ సైదులు కలిసి వినతిపత్రం అందజేశారు. గతేడాది నవంబరులో డబుల్ బెడ్‌రూం మంజూరు చేసినా నివాసగృహాలకు కరెంట్ మీటర్లు బిగించలేదని అన్నారు.

పలువురు జిల్లా వాసులకు డాక్టరేట్లు



బద్దెపాక ప్రసాద్



వీరయ్య



శివకుమార్

హాలియా, జనవరి 5: హాలియా మునిసిపాలిటీలోని ఎస్సీ కాలనీకి చెందిన బద్దెపాక ప్రసాద్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా బద్దెపాక ప్రసాద్ మాట్లాడుతూ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంగా పూర్వ ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ ఎస్.రామచంద్రం పర్యవేక్షణలో నెట్ జెర్ ఆఫ్‌లో 'ప్రైవసీ ప్రెసెర్వింగ్ అండ్ హ్యాండ్లింగ్ వుల్నేరబిలిటీస్ ఆఫ్ స్మార్ట్ కాంట్రాక్ట్ ఓవర్ బ్లాక్చైన్' అనే అంశంపై చేసిన పరిశోధనకు డాక్టరేట్ వచ్చిందన్నారు. అదే విధంగా వివిధజాతీయ, అంతర్జాతీయస్థాయిలో జర్నల్స్ రాసినట్లు పేర్కొన్నారు. తనను ప్రోత్సహించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణానికి చెందిన దైద వీరయ్య డాక్టరేట్ సాధించారు. ఆర్ట్స్ కాలేజీలో పీహెచ్‌డీ విభాగంలో 'దక్కలి కుల విజ్ఞానం - సమగ్ర అధ్యయనం' అనే అంశంపై పరిశోధన పూర్తి చేసిన వీరయ్యకు ఉ స్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ పట్టా అందజేసింది. నిరుపేద కుటుంబానికి చెందిన వీరయ్య కష్టపడి చదివి ఉన్నత పురస్కారం పొందడంపై విద్యావేత్తలు, పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన కె.శివకుమార్‌కు జేఎన్‌టీయూ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. జేఎన్‌టీయూలో మెకానికల్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ చెన్నకేశవరెడ్డి పర్యవేక్షణలో శివకుమార్ పాలిమర్ కంపోసైట్స్ మెటీరియల్‌పై పరిశోధనలు చేసినందుకు ఆయనకు డాక్టరేట్ దక్కిందని తెలిపారు. 95 దేశాల్లో జరిగిన పరిశోధనల కంటే శివకుమార్ చేసిన పరిశోధనలు ఉత్తమమైనవిగా గుర్తింపు పొందాయి. ఈ మేరకు గురువారం ఆయనకు జేఎన్‌టీయూలో 12వ కాన్వకేషన్ డే లో ఇస్రో చైర్మన్ డాక్టర్ శ్రీధరపణికర్, సెక్రటరీ సోమయ్య డాక్టరేట్‌ను అందజేశారు. తాను చేసిన పాలిమర్ కంపోనైట్స్ మెటీరియల్ విమానాల విడిభాగాల తయారీ, ఆటో మొబైల్ రంగంలో ఉపయోగించవచ్చని ఆయన పేర్కొన్నారు. పాలీమర్ మెటల్ కంటే తేలికగా దృఢంగా ఉంటుందని తెలిపారు.

సంక్షిప్త సమాచారం...

గట్టుప్పల్: గట్టుప్పల్ మండలంలోని తేరట్‌పల్లి ప్రాథమికోన్నత పాఠశాలను పుల్లెంల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు ఆర్.లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పాఠశాలలో ఎఫ్‌ఎల్‌ఎన్, ఉన్నతి కార్యక్రమాల అమలు, పలు రికార్డులను, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని, మధ్యాహ్న భోజన మెనూ ఖచ్చితంగా పాటించాలని సూచించారు. పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట రీసోర్స్ పర్సన్ ఉదావత్ లచ్చిరాం, సాయిరాం, సీఆర్పీ మహేష్, హెచ్‌ఎం సుధాకర్‌రెడ్డి ఉన్నారు.

శాలిగౌరారం: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో టీఎస్‌యూటీఎఫ్ ముందుంటుందని జిల్లా కార్యదర్శి యాట మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం మహమ్మద్ రఫీ అధ్యక్షతన నిర్వహించిన మండల మహాసభలో మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండలఅధ్యక్షుడిగా మహమ్మద్ రఫీ, ప్రధాన కార్యదర్శిగా పుణ్యమూర్తిజయసాగర్, ఉపాధ్యక్షులు ఎం.దేవయాని, నల్ల చక్రపాణి, ఆర్థిక కార్యదర్శిగా అల్లం శంకర్, ఎఫ్‌డబ్ల్యూఎఫ్ కన్వీనర్‌గా కడేరు రవి ఎన్నికయ్యారు.

కనగల్: మండలంలోని జడ్పీ హైస్కూళ్లు, కనగల్ కేజీబీవీ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు శుక్రవారం కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. పేద విద్యార్థుల అభివృద్ధి కోసం కస్తూరి ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలన ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకటరాంరెడ్డి, ఉపాధ్యాయులు ఆరూరి జానయ్య, ఏఎస్వో స్వప్న, సీఆర్పీలు సంతోష్, ప్రవీణ్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని ఎన్నెస్పీ క్రీడా మైదానానికి ప్రహరిని వెంటనే నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. శుక్రవారం పట్టణ ప్రజలు ఆందోళన చేపట్టారు. మాజీ సీఎం కేసీఆర్ పట్టణ పర్యటన సందర్భంగా క్రీడా మైదాన ప్రహరిని కూలగొట్టిన అధికారులు, ప్రజాప్రతినిధులు నేటివరకూ పునర్నిర్మాణం చేపట్టడం లేదని ఆరోపించారు. ప్రహరి లేక పోవడం వల్ల భారీ వాహనాలు, కార్లు, తోపుడు బండ్లను మైదానం లోపలికి తీసుకువస్తున్నారని పేర్కొన్నారు. డ్రైవింగ్ నేర్చుకుంటూ క్రీడాకారులకు అసౌకర్యం కలిగిస్తున్నారని అన్నారు. ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మైదానానికి రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో సోషల్‌వర్కర్ డాక్టర్ రాజు, చేగొండి మురళీయాదవ్, గురుప్రీత్‌సింగ్, లల్లు, శ్రీనివాస్, జానీబాబా, సుఖేందర్‌సింగ్, గౌస్, రవి తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: కొడమల్లేపల్లి మండల కేంద్రంలో శ్రీసీతారామ చంద్రమౌళీశ్వర అయ్యప్పస్వామి దేవాలయంలో శుక్రవారం మడ్ల రజితశ్రీనివాస్‌రెడ్డి దంపతులు అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాత దంపతులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, సాంబశివగౌడ్ పాల్గొన్నారు.

కనగల్: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 12వ తేదీన ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కరీంపాషa అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సోమసుందర్‌రెడ్డి తెలిపారు. ఆయా శాఖల అధికారులు తగు సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని కోరారు.

కట్టంగూరు: మండలంలోని అయిటిపాముల గ్రామంలోని గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో నాగయ్య, టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సరళ, ఉపాధ్యాయులు మురళయ్య, హనుమకుమారి, రాజశేఖర్‌రెడ్డి, కృష్ణ, నాగలక్ష్మి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామగిరి: గ్రేస్ సర్వీస్ సొసైటీ ఖమ్మం ఆధ్వర్యంలో పట్టణంలోని లెప్రసీకాలనీ, శాంతినగర్‌లోని సుమారు 190 కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లెప్రసీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ హరికృష్ణ మాట్లాడుతూ పేదలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి భగవాన్‌నాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, కౌన్సిలర్ పేర్ల జానయ్య, నాయకులు గాలి నాగరాజు, నర్సింహ, సత్యనారాయణ, కృష్ణ, వెంకన్న, దేవా పాల్గొన్నారు.

నకిరేకల్: నకిరేకల్ మండల కేంద్రంలోని ఎస్‌ఎల్‌బీసీ విద్యాలయాన్ని ఎంపీపీ బచ్చుపల్లి శ్రీదేవి గంగాధర్‌రావు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వసతి ఏర్పాట్లను పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యలో ప్రతిభ చూపించి ఉన్నతస్థాయిలో నిలవాలని సూచించారు. ఆమె వెంట ఎంపీడీవో దీన్‌దయాళ్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు



దర్గా వద్ద మొక్కులు తీర్చుకుంటున్న అమిత్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్, జనవరి 5: జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో గల దర్గాలో హజ్రత్ సయ్యద్ షావలీ ఉర్సు ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. దర్గాలో ముతవల్లులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి దీపారాధన చేశారు. అనంతరం భక్తులకు అన్నదాన వితరణ చేశారు. శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తనయుడు బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు గుత్తా అమిత్‌రెడ్డి దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఉర్సు కమిటీ అధ్యక్షుడు కట్టెల శివకుమార్, ముతవల్లులు అహ్మద్ షేక్‌హబీ, మునీరుద్దీన్, సయ్యద్ జాఫర్‌ఖాన్, హషం, కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్, ఇంతియాజ్ ఆలీ, ఇర్ఫాన్, నరేష్ కుమార్, నాగయ్య, కొండల్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.